రైతు నేస్తాలుగా ఆర్బీకేలు

అన్నదాతల ఇళ్ల ముంగిటకే సేవలు


మునగపాడులో ట్రాక్టర్ అందుకున్న లబ్ధిదారుడు (ఫైల్)

మైలవరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకేలు)ను ఏర్పాటు చేయడంతో రై తుల ఇళ్ల ముంగిటకే సేవలు అందుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో రైతులు మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయాల వద్ద విత్తనాలు, ఎరువుల కోసం పడిగాపులు పడాల్సి వచ్చేది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతులకు మెరుగైన సేవలు వారి గ్రామాల్లోనే అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఇందులో భా గంగా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి విత్తనాలు, ఎరువులు, మందులు, పండిన పంట కొనుగోలు, చెల్లింపులు కూడా ఈ కేంద్రాల ద్వారానే చేస్తున్నారు. అదేవిధంగా పంట కొనుగోలుకు సంబంధించి రైతుల ఖాతాల్లోకే నేరుగా జమ చేస్తుండటంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

12 గ్రామాలకు సేవలు

మైలవరం మండలంలో 17 రైతు భరోసా కేంద్రాల ద్వారా 12 గ్రామాలకు సేవలు అందిస్తున్నారు. రైతులకు పనిముట్లతో సహా అన్ని పథకాలు రైతు భరోసా కేంద్రంలోనే అందుబాటులోకి వచ్చి రైతు నేస్తాలుగా మారాయి. ఆర్బీకేల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కియోస్కో యంత్రాల ద్వారా రైతులకు పలు ఉపయోగాలు ఉన్నాయి. ప్రతి రైతు తాము సాగు చేసిన పంటలకు సంబంధించిన వివరాలను ఈ క్రాప్ ద్వారా నమోదు చేసుకుంటున్నారు. ఈ విధంగా వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహించి ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రాప్ నమోదు ద్వారా తుపాన్‌లు, ఇతరత్రా ద్వారా రైతులు పంట నష్టపోతే ప్రభుత్వం నుంచి నష్టపరిహారం పొందే అవకాశం ఉంది. అంతేగాక ఈ క్రాప్ నమోదు పత్రం ద్వారా బ్యాంకుల్లో పంట రుణాలు పొందే అవకాశం కూడా ఉండటంతో రైతుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి.



రైతు భరోసా అందింది



వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఆర్బీకేల ద్వారా ఎన్నో సేవలు పొందుతున్నాం. నాలుగు సంవత్సరాలుగా రైతు భరోసా వస్తోంది. ఈ ఏడాది మొదటి విడతగా రూ.5,500, రెండో విడతగా రూ.13,000 వేలు జమ అయింది. ఈ సొమ్మును నేను ఖరీఫ్‌లో అప్పులు చేయకుండా వాడుకుంటాను. ఎరువులు, విత్తనాలు కూడా గ్రామంలోనే అందుబాటులో ఉంటున్నాయి. ఖర్చులు తగ్గాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

– ఇంకొల్లు వెంకటరత్నం, తోలుకోడు

ట్రాక్టర్ తీసుకున్నా



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆర్బీకేల ద్వారా విత్తనాలు, ఎరువులు, మందులు, యంత్ర సామగ్రి, వ్యవసాయ పనిముట్లు తక్కువ ధరకే అందుతున్నాయి. సబ్సిడీపై నేను ట్రాక్టర్ తీసుకున్నాను. గ్రామంలోనే రైతులకు అన్ని వసతులు అందుతున్నాయి. చాలా సంతోషంగా ఉంది.

– మండల శేషయ్య, రైతు, మునగపాడు, జీ కొండూరు మండలం

సంక్షేమ క్యాలెండర్ అమలు సీఎం జగన్ ఘనత

- నాలుగున్నరేళ్లలో రూ.30.70 కోట్ల లబ్ధి
- ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు


ఆగిరిపల్లిలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

ఆగిరిపల్లి(నూజివీడు): సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను ముందుగానే ప్రకటించి, అమలు చేస్తోన్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. ఆగిరిపల్లి ఒకటో సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డారు. అమ్మఒడి, రైతు భరోసా, పింఛన్ కానుక, జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన, వాహన మిత్ర, జగనన్న తోడు తదితర పథకాల అమలుతో సచివాలయం పరిధిలో ఈ నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు రూ.30.70 కోట్ల లబ్ధి చేకూరిందని చెప్పారు. నాడు - నేడుతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధితో పాటు గ్రామగ్రామానా సచివాలయ భవనాలు, రైతుభరోసా కేంద్రాలు, వెల్‌నెస్ కేంద్రాల భవనాలను నిర్మించి ప్రభుత్వ పాలనను ప్రజల గడప వద్దకు తీసుకొచ్చిందన్నారు. గతంలో ఏ పని కావాలన్నా మండల కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదని గుర్తుచేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత సచివాలయ, వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల పనులన్నింటినీ గంటల వ్యవధిలో చేయిస్తున్నట్టు చెప్పారు. చంద్రబాబు 2014 నుంచి 2019 వరకు పాలించి రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనక్కు తీసుకెళ్లారని ఆరోపించారు. గతంలో రైతులకు, మహిళలకు రుణమాఫీ చేస్తానని చెప్పి చేయకుండా మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని ధ్వజమెత్తారు. ప్రజలందరూ సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అమలు చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండి మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 1,143 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పిన్నిబోయిన వీరబాబు, స్పెషల్ ఆఫీసర్ వెంకటరత్నం, ఎంపీడీఓ పి.శంకర్‌రావు, తహసీల్దార్ ఉదయభాస్కర్, సర్పంచ్ చొటపల్లి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు షేక్ షంషూన్‌బేగం, సాధం గోపీనాథ్, నాయకులు చిమటా శ్రీనివాసరావు, మచ్చా హరిబాబు, నాగుల్‌మీరా, గోళ్ల ఇస్సాకు, నక్కనబోయిన శ్రీమన్నారాయణ, అత్తి మురళి, నెర్సు రాజేష్, ఈలప్రోలు వెంకట సుబ్బయ్య, నండూరి భాస్కర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు పట్టణాభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే రక్షణనిధి


సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

తిరువూరు: తిరువూరు పట్టణంలో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. స్థానిక రెండో వార్డులో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే రక్షణనిధి వార్డులోని ఇంటింటికీ తిరిగి వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలిశారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి రూ.4 కోట్లు కేటాయించామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరువూరు పర్యటనకు వచ్చినపుడు అభివృద్ధి నిధుల మంజూరుకు ఇచ్చిన హామీ కూడా త్వరలోనే నెరవేరుతుందన్నారు. కృష్ణా నదీజలాలను పట్టణంలోని అన్ని వార్డుల్లో సరఫరా చేయడానికి కార్యాచరణ రూపొందించామన్నారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరి బాయి, వైస్ చైర్‌పర్సన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరి, వార్డు కౌన్సిలర్లు పరసా శ్రీనివాసరావు, తంగిరాల వెంకటరెడ్డి, ఏరువ ప్రకాష్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగోటి ఆదినారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అర్హులందరి ఇంటి తలుపులు తట్టిన 'జగనన్న సురక్ష'


ధ్రువ పత్రాలను అందజేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

ముసునూరు: జగనన్న సురక్ష కార్యక్రమం అర్హులందరి ఇంటి తలుపులు తట్టిందని ఎంపీపీ ఆర్.కృష్ణకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు ప్రతాప్ పేర్కొన్నారు. తహసీల్దార్ దాసరి సుధ అధ్యక్షతన ముసునూరు సచివాలయం -2వద్ద జగనన్న సురక్ష గ్రామశిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 576 ధ్రువ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. నాయకులు మాట్లాడుతూ జగనన్న సురక్షద్వారా పేదలకు నూరుశాతం ప్రయోజనం కలిగిందన్నారు. అనంతరం జగనన్న సు రక్ష శిబిరం గుర్తుగా ప్రాంగణంలో అధికారులతో కలిసి కొబ్బరి, మామిడి మొక్కలు నాటారు. వైస్ ఎంపీపీ కె.రాజానాయన, సర్పంచ్ కె.విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు చీలి లక్ష్మీ అర్లప్ప, కృష్ణకుమారి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నాగవల్లేశ్వరరావు, ఎంపీడీఓ జి.రాణి, డీటీ ఎమిలీకుమారి, ఈఓపీఆర్డీ సత్యనారాయణ, కార్యాలయాలపర్యవేక్ష కులు రవీంద్రరెడ్డి, సాయిరాము, వ్యవసాయాధికారి మధుమోహన్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ సత్యప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే..


నూజివీడులో సర్టిఫికెట్లను అందిస్తున్న నాయకులు

నూజివీడు: ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని 13వ సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి సర్టిఫికెట్లను అందజేశారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రామి శెట్టి మురళీకృష్ణ, లాం ప్రసాదరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు శీలం రాము, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, పంచాయతీరాజ్ విభాగం ఏలూరు జిల్లా కార్యదర్శి కోటగిరి పూర్ణిమ, మున్సి పల్ డీఈ దాస్యం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

- నూజివీడు మండలం మొర్సపూడిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్ రామ్మోహన్‌రావు, సర్పంచ్ శెట్టిపల్లి హరిరామకృష్ణ ప్రసాద్, ఎంపీడీఓ వీప విజయ్‌కుమార్, ఈవోపీఆర్డీ సరస్వతి పాల్గొన్నారు.


సమస్యల పరిష్కారం కోసం కృషి

ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ

జి.కొండూరు: వర్షాలు పడుతున్న క్రమంలో గ్రామాలలో రహదారులు, డ్రెయినేజీలు, పారిశుద్ధ్యం, తాగునీరు, వంటి ప్రధాన సమస్యల పరిష్కారంపై దృష్టిసారిస్తున్నట్లు ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ అన్నారు. స్థానిక కమ్యూనిటీ హాలులో ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలు, అవసరమైన మౌలిక వసతులపై ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులతో చర్చించారు. గతంలో మంజూరైన నిధుల తాలూకా పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం జి.కొండూరు జగనన్న కాలనీ లేఅవుట్‌లో బోర్లు, మోటార్ల ఏర్పాటుకు రూ.6లక్షలు, కవులూరులో విద్యుత్ సబ్‌స్టేషన్ రహదారి ఏర్పాటుకు రూ.2 లక్షలు, వెల్లటూరులో ప్రభుత్వ పాఠశాల సమీపంలో రహదారి అభివృద్ధి రూ.3 లక్షలు, చిన్ననందిగామలో బోరు ఏర్పాటుకు రూ.2 లక్షలు, కందులపాడులో రహదారుల అభివృద్ధి, వాటర్ పైపులైను ఏర్పాటుకు రూ.6 లక్షలు కేటాయిస్తున్నట్లు ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ ప్రకటించగా సభ్యులు తీర్మానం చేశారు. అంతే కాకుండా మిగిలిన గ్రామాల్లో కూడా చేపట్టాల్సిన పనులను గుర్తించి వెంటనే నిధులను మంజూరు చేసేందుకు కృషి చేస్తామని ఎంపీపీ వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మందా జక్రధరరావు, ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, ఎంపీడీఓ అనురాధ, తహసీల్దార్ రోహిణీదేవి పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పక్కాగా తయారు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు శ్రీనివాస్

మైలవరం: మండలంలో ఓటర్ల జాబితాను పక్కాగా పారదర్శకంగా తయారు చేయాలని తహసీల్దారు శ్రీనివాస్ బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో శుక్రవారం బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజంట్‌లతో సమావేశం నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆదేశించారని, దాని ప్రకారం బూత్ స్థాయి అధికారులు సమావేశం నిర్వహించి వారి హాజరు తీసుకుని మినిట్స్ రికార్డు చేయాలన్నారు. ఒక గ్రామంలోని అన్ని పోలింగ్ స్టేషన్లకు సంబంధించి స్థానిక పంచాయతీ కార్యాలయం, లేదా, గ్రామ సచివాలయం వద్ద సమావేశం నిర్వహించాలన్నారు. మీటింగ్ సమాచారాన్ని ముందుగానే బీఎల్‌ఓలు, రాజకీయ పక్షాలకు తెలియజేయాలన్నారు. ఆయా పోలింగ్ స్టేషన్ వారీగా ఇంటింటి సర్వే వివరాలు రోజువారి తేదీలు, సమయం తదితర సమాచారం కాపీని వారికి అందజేయాలన్నారు. డోర్ నంబర్ 0 లేదా జంక్ కారక్టర్స్ ఉన్న లేదా ఒక ఇంటి నంబర్‌తో 10 అంతకు మించి ఓటర్లు ఉన్న కేసులు, 100 సంవత్సరాలు పైబడి ఉన్న వారి వివరాలు నోట్ చేసుకోవాలన్నారు. అర్హులందరినీ ఓటరుగా నమోదు చేయడం విషయం కూడా చర్చించాలన్నారు. కోరినచో ఓటరు లిస్టు జిరాక్స్ కాపీ అన్ని రాజకీయ పక్షాలకు అందజేయవచ్చని తెలిపారు. సమావేశం ఫొటోలు, మినిట్స్‌ను మండల గ్రూప్‌లో పోస్ట్ చేయాలన్నారు.

లోపాలులేని జాబితా తయారు చేయాలి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో లోపాలు లేని ఓటరు జాబితా తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. మున్సిపాల్టీ పరిధిలో ప్రారంభమైన ఇంటింటి సమగ్ర ఓటరు సర్వేపై రాజకీయ పార్టీలు, బీఎల్ఓలు, బీఎల్ఏలకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ ఎం.శివారెడ్డి, అంకమోహనరావు పాల్గొన్నారు. జూపూడిలో గ్రామ సర్పంచ్ దేవమాత, వైస్ ఎంపీపీ నాగబాలమ్మ పాల్గొన్నారు.

తమ్మిలేరుకు వరద

చాట్రాయి: తెలంగాణలో కురుస్తున్న వర్షాలకు సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువు అలుగు పడడంతో చాట్రాయి మండలంలోని తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు వరద నీరు చేరుతోంది. చిన్నంపేట వద్ద సీకే పాడు చానల్ ద్వారా చిన్నంపేట, కోటపాడు చెరువులకు వరద నీరు చేరుతుండడంతో ఈ రెండు చెరువుల కింద సుమారు 450 ఎకరాల ఆయకట్టులో వరి నాట్లు ఊపందుకుంటున్నాయి. 200 క్యూసెక్కుల నీరు వస్తుందని టీఆర్‌పీ ఏఈ పరమానందం తెలిపారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

జి.కొండూరు: వర్షాలు మూడు రోజులుగా కురుస్తున్న నేపథ్యంలో రైతులు తగు జాగ్రత్తలు పాటించడం వలన ప్రమాదాలబారిన పడకుండా ఉంటారని ఎస్సై ధర్మరాజు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ వైర్లను తాకకుండా ఉండడంతో పాటు రైతులు మోటార్లను ఆన్, ఆఫ్ చేసేందుకు విద్యుత్ బోర్డులను చేతులతో తాకకుండా కర్రలను వినియోగించాలని సూచించారు. తప్పకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

మైలవరంలో..

మైలవరం: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై హరిప్రసాద్ సూచించారు. మండల ప్రజలకు, రైతులకు వాతావరణ హెచ్చరికలు శుక్రవారం ఎస్సై తెలియజేశారు. రెతులు పొలాల్లోకి వెళ్లి వర్షం పడుతున్నపుడు విద్యుత్ మోటార్లు వద్దకు వెళ్లి ఆన్ చేయవద్దన్నారు. తడిసన గోడలు, విద్యుత్ పరికరాలు తాకకుండా తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి


మాట్లాడుతున్న ఏడీఏ వెంకటేశ్వరరావు

భవానీపురం(విజయవాడ పశ్చిమ): ప్రతి రైతు ఈ-క్రాప్‌ను నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బీ వెంకటేశ్వరరావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి సాయిపురంకాలనీలోని రైతు భరోసా కేంద్రంలో ఈ-క్రాప్ నమోదుపై గ్రామ వీఏఏ, వీఆర్ఓ, వీహెచ్ఏ, వీఎస్ఓలకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ పంటకు సంబంధించి ఈ-క్రాప్ చేయించుకునేందుకు అవసరమైన మార్గదర్శకాలను వివరించారు. అగ్రికల్చర్ ఆఫీసర్ బీ రంగనాథ్ బాబు మాట్లాడుతూ కౌలు రైతులందరికీ ఈ నెలాఖరుకు నూరు శాతం కౌలు కార్డులు ఇవ్వాలని వీఆర్వోలకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జాహ్నవి, ఈఓలు ఆర్ సురేష్, వీ విజయకుమార్, ఏఎస్ఓ విజయలక్ష్మి, విజయవాడ అర్బన్ ఏఓ కె రఘురామ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

సబ్సిడీపై వేరుశనగ విత్తనాల పంపిణీ



రెడ్డిగూడెం: మండలంలోని అన్నేరావుపేట రైతు భరోసా కేంద్రంలో కదిరి లేపాక్షి వేరుశనగ విత్తనాలు 100 శాతం సబ్సిడీపై రైతులకు అందించినట్లు మండల వ్యవసాయాధికారి ఆర్.సురేష్ తెలిపారు. అన్నేరావుపేట రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సీనియర్ టెక్నికల్ ఆఫీసర్, నూనె గింజల డైరెక్టర్ ఎస్.శ్రీకాంత్ మాట్లాడుతూ రైతులకు కొత్తరకం కదిరి లేపాక్షి విత్తనాలు ఇస్తున్నామన్నారు. రైతులు వినియోగించుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి ఎస్.నాగమణెమ్మ మాట్లాడుతూ వేరుశనగ వేసే ముందు తప్పని సరిగా విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు.

పేదరిక నిర్మూలనకే పథకాలు



చాట్రాయి: పేదరిక నిర్మూలన కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఏపీ కోఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి అన్నారు. చాట్రాయి మండలం నరసింహారావుపాలెం సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో మళ్లీ జగన్ ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా 750 మందికి వివిధ ధ్రువ పత్రాలను అందజేశారు. శిబిరంలో ఎంపీపీ లంకా నిర్మల, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ విస్సంపల్లి ప్రశాంతి, ఎంపీడీఓ దుర్గా ప్రసాదు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



జి.కొండూరు: మండల పరిధి చేగిరెడ్డిపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎస్.కొండలరావు చెర్వుమాధవరం ఎంపీయూపీ పాఠశాలకు బయాలజీ అసిస్టెంట్ ఉపాధ్యాయుడిగా ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యారు. ఈ క్రమంలో ఉపాధ్యాయుడు కొండలరావును హెచ్‌ఎం సరోజిని ఆధ్వర్యంలో కందులపాడు సర్పంచ్‌నెల్లూరు శ్రీదేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నెల్లూరు లీలాశ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు రమాదేవి శుక్రవారం సన్మానించారు.

పేదల సంక్షేమమే లక్ష్యం



ముసునూరు: పేదల అభ్యున్నతి, వారి సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పేర్కొన్నారు. ముసునూరులో ఎంపీపీ ఆర్.కృష్ణకుమారి అధ్యక్షతన జగనన్న సురక్ష శిబిరాల నిర్వహణపై సమీక్ష సమావేశం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. వైస్ ఎంపీపీ రాజానాయన, పార్టీ మండల అధ్యక్షుడు ఎం.నాగవల్లేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ప్రతాప్, తహసీల్దార్ డి.సుధ, ఎంపీడీఓ జి.రాణి, పార్టీ సీనియర్ నేత ఆర్ సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు టి.సుబ్బారావు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ ప్రాజెక్ట్‌కు విద్యార్థిని ఎంపిక



మైలవరం: మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విద్యార్థిని ఓ ప్రత్యూష మినిస్ట్రీ ఆఫ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్(ఎంఎస్ఎంఈ) ప్రాజెక్ట్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు శుక్రవారం తెలిపారు. విద్యార్థిని ప్రత్యూష ఆక్సిజన్ మేనేజ్‌మెంట్ సిస్టం అనే అంశంపై పరిశోధించాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టుకు గాను ఎంఎస్ఎంఈ వారు రూ.15లక్షలు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థినిని కళాశాల ప్రెసిడెంట్ జీ శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు, మెంటర్ డాక్టర్ కే వేణుగోపాల్, డాక్టర్ నరేంద్రబాబు, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ సత్యనారాయణ అభినందించారు.

నేడు సురక్ష క్యాంపులు

తునికిపాడు/అర్లపాడు(గంపలగూడెం): గంపలగూడెం మండలంలోని రెండు గ్రామాలలో శనివారం జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి తెలిపారు. తునికిపాడు, అర్లపాడు సచివాలయాల్లో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదుగంటల వరకు శిబిరం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

చాట్రాయిలో..

చాట్రాయి: మండలంలోని పోతనపల్లి గ్రామ సచివాలయం వద్ద శనివారం ఉదయం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించనున్నట్టు మండల ప్రత్యేక అధికారి నెహ్రూబాబు తెలిపారు. ఈ సందర్భంగా అర్హులకు ధ్రువ పత్రాలను అందజేస్తారని చెప్పారు.

నేడు 'గడప గడప'కు ముగింపు సభ

తిరువూరు: తిరువూరు నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమ ముగింపు సభ శనివారం ఉదయం జరుగుతుందని ఎమ్మెల్యే కే రక్షణనిధి తెలిపారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 77 సచివాలయాల పరిధిలో 200 రోజుల పాటు జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం విజయవంతమైన సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయం నుంచి రాజుపేట అష్టలక్ష్మి దేవాలయం వరకు ప్రదర్శన జరుగుతుందని, రాజ్యసభ సభ్యుడు అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ప్రభుత్వ విప్ ఉదయభాను, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు పాల్గొంటారని పేర్కొన్నారు. చీరాల సెంటర్లో బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు.

ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

కేతనకొండ(ఇబ్రహీంపట్నం): కేతనకొండ ఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో ఐదు రోజులుగా జరుగుతున్న ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఐటీసీ అకాడమీ సహకారంతో జరిగిన సదస్సులో మైక్రోసాఫ్ట్ అజ్యూర్ ఏఐపై ప్రొఫెసర్ రాఘవేంద్రస్వామి వివరించారు. అధ్యాపకులకు బోధన నైపుణ్యాలు వివరించారు. ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య, ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

చైన్‌స్నాచర్లకు జైలుశిక్ష

తిరువూరు: స్థానిక రాజుపేటలో ఒక వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు అపహరించిన ఇరువురు నిందితులకు తిరువూరు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు శుక్రవారం ఏడు నెలల జైలు శిక్ష విధించింది. 2022 సెప్టెంబరు 14న తిరువూరు రాజుపేటలో కురువెళ్ల మార్తమ్మ అనే వృద్ధురాలి వద్దకు వచ్చిన విజయవాడకు చెందిన చింతల దుర్గాప్రసాద్, మోటూరి బాలశౌరిలు ఆమె మెడలోని 24 గ్రాముల బంగారు గొలుసు తస్కరించి పరారయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి తిరువూరు కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ మోతీలాల్ ఏడు నెలల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పినట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

రహదారి అభివృద్ధి పనులు పూర్తి

వెల్వడం(మైలవరం): ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆర్థిక సహకారంతో మైలవరం, నూజివీడు ఆర్అండ్‌బీ రహదారి అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు వైఎస్సార్ సీపీ వెల్వడం గ్రామ పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి శుక్రవారం తెలిపారు. మైలవరంలోని భాస్కర నగర్ వద్ద వంతెన నుంచి గణపవరం అడ్డ రోడ్డు వరకు భారీగా గుంటలు ఏర్పడ్డాయి. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లడంతో, ఆయన స్పందించి తన సొంత నిధులతో మరమ్మతులు చేయించారు. రహదారి అభివృద్ధి పనులను సర్పంచ్ నరసింహారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు తోట తిరుపతిరావు పర్యవేక్షించారు.

కార్మికుల నిరసన ప్రదర్శన

నూజివీడు: మున్సిపాలిటీలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ నూజివీడు కార్యదర్శి జి.రాజు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు శుక్రవారం కార్యాలయ గేట్ వద్ద నిరసన ప్రదర్శన చేశారు. నాయకులు జయలక్ష్మి, చంద్రశేఖర్, రాజేంద్ర పాల్గొన్నారు.

అవయవ లోపం శాపం కాకూడదు

ముసునూరు: దివ్యాంగ బాలలను పాఠశాలల్లో చేర్చాలని, అవయవ లోపం వారికి శాపం కాకూడదని ఎంఈఓ-2 సుబ్బారావు పేర్కొన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో దివ్యాంగ బాలలను పాఠశాలల్లో చేర్పించాలని శుక్రవారం చెక్కపల్లిలో ర్యాలీ నిర్వహించారు. ఐఈఆర్ టీచర్లు లక్ష్మీనారాయణరావు, జె.నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

రిలే దీక్షలు

నూజివీడు: వీఆర్ఏలు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు నిర్వహించారు. వీఆర్ఏలకు రూ.21వేలు వేతనం ఇవ్వాలని, నామినీలను వీఆర్ఏలుగా నియమించాలని కోరారు. దీక్షలకు సీఐటీయూ నాయకుడు హనుమాన్లు, ఐద్వా నాయకురాలు పద్మాంజలి సంఘీభావంతెలిపారు.